ఆ పసివాడికి
తల్లి ప్రేమను
దూరంచేసిన
ఆమె తీసుకున్న
నిర్ణయం?

# నేనూ వస్తానమ్మా

కె.ఎల్. శైలజ

వైజాగ్ బీచ్ రకరకాల మనుష్యులతో సందడి సందడిగా వుంది. మిర్చి బజ్జీలు తింటూ ఎగిసిపడుతున్న అలలవంక దీర్ఘంగా చూస్తూ శ్రీవారు... మా ముందు కొద్ది దూరంలో పరుగెడుతూ, గవ్వలను ఏరుకుంటూ, తీరాన్ని తాకే కెరటాలతో తడిసి ఆడుకుంటూ కేరింతలు కొడుతున్న మా నాలుగేళ్ల బాబు రాహుల్ ని చూస్తూ నేను...

ఈ ఆనందం వాడికి మూడు రోజులేగా అనుకుంటే నా మనసు బాధగా మూలిగింది

నిజమే మరి! మరో మూడు రోజుల తర్వాత రాహుల్ ని ఏలూరులో నా తల్లిదండ్రులవద్ద వదిలి, నేను హైదరాబాద్ వెళ్లిపోవాలి. అది తలుచుకుంటే చాలు నా మనసంతా సూదులతోపొడుస్తున్నట్టుగా తెలియనిబాధ!

ఎన్నాళ్లిలా! ఈ ప్రశ్నకు బదులే లేదా? ఈ సమస్యకు పరిష్కారమే లేదా? అక్షయ్ తో నా పెళ్లయిన తరువాత మేము కలిపి గడిపిన ఒక సంవత్సరకాలం ఆయా జీవితాలలో సువర్ణాక్షరాలతో లిఖించవచ్చు. ఆ తరువాత మొదలైంది నా ఉద్యోగపర్వం. ఒక్కసారిగా నా గదిలోకి పరుగులు తీసింది నా మనసు.

○ ● ○

"ఏమండోయ్ శ్రీవారూ! మీకో శుభవార్త చెబుతాను. నాకేమిస్తారు?" అక్షయ్ ఆఫీసునుండి రాగానే తన చేతిలో వున్న ఎపాయింట్ మెంట్ ఆర్డర్ వంక మురిపెంగా చూసుకుంటూ అన్నాను నేను.

"నా దగ్గరున్నదంతా నీకే ఇచ్చానుకదా! ఇంకా ఏమివ్వగలను?" నాటక పక్కీలో



కొంటెగా చూస్తూ అన్నాడు అక్షయ. అక్షయ్ ఎప్పుడూ అంతే. ఎప్పుడు చూసినా సరదాగా నవ్వుతూ నవ్విస్తూ వుంటారు. అతన్ని చూస్తే జీవితం అనేది ఆనందంగా గడపడానికి అన్నట్లుంటాడు.

“అబ్బా! మీ మాటలకేంగానీ, చూడండి! నేనింతకాలం కలలు కంటున్న ఉద్యోగం నా ఒళ్లో వచ్చి వాలింది తెలుసా? ఎ.పి.సీడ్స్

లో పీడ్ ఆఫీసర్‌గా పోస్టింగ్ హైదరాబాద్‌లో'' గర్వంగా అన్నాను.

"అయితే రాణీగారు హైదరాబాదును ఏలతారన్న మాట ఇకనుండి. ఇక ఈ దీనుడి గతి రోజూ పస్తులేనన్నమాట. అకటా! ఏమి కష్టం వచ్చినది'' హాస్యంగా అన్నాడు.

అంతలోనే సీరియస్‌గా మారిపోతూ "మరి బుజ్జిగాడినేం చేద్దాం? వాడి సంగతేంటి?'' ఆలోచనగా చూస్తూ అన్నాడు.

"ఆ ఏముందీ, కొన్నాళ్లు వాణ్ణి ఏలూరులో మా అమ్మ వాళ్ల దగ్గర వదిలేద్దాం. ఈ లోగా మీరు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని హైదరాబాద్ వచ్చేయండి'' అదేమో నా చేతిలోనేవుందన్నంత ధీమాతోఅన్నాన్నేను.

కానీ అది నా సమస్యల పరంపరకు అంతంకాదు. ఆరంభం మాత్రమే అదే విషయం నాకు అప్పుడు అర్థం కాలేదు.

ఆ రాత్రంతా ఉద్యోగంలో ఎప్పుడు జాయిన్ అవ్వాలి. ఎక్కడ వుండాలి వగైరా ముచ్చట్లతోనే తెల్లవారింది.

○ ● ○

తీరా సంవత్సరంన్నర పసివాణ్ణి ఏలూరులో వదిలేసి వెళ్లాలంటే దిగులేసింది. ఆ మాటంటే "అయితే నన్ను వదిలి వెళ్లాలంటే దిగుల్లేదా నీకు'' అంటాడు అక్షయ్.

రాహుల్‌కి ఇప్పటిదాకా తన దగ్గర బాగా అలవాటు. ఇంతవరకూ ఎప్పుడూ వదిలి వుండలేదు. ఎలా వుంటాడో ఏమో. కానీ తప్పదుకదా! వచ్చిన బంగారంలాంటి ఉద్యోగాన్ని వదులుకోలేను. అందులోనూ తను చిన్నతనంనుండీ కూడా మిగిలిన ఆడపిల్లల్లాగా కాకుండా చాలా భిన్నంగా వుండేది. ఊహలుకూడా చాలా భిన్నంగా వుండేవి. తనుకూడా తన తండ్రికి లాగా మంచి ఉద్యోగం చేసి సిన్సియర్, ఎఫిషియంట్ ఆఫీసర్ అని పేరు తెచ్చుకోవాలని, తన చదువూ, తామూకూడా సమాజానికి ఉపయోగపడాలని... ఇలా ఎన్నో ఎన్నెన్నో ఊహల్ని పెంచుకుంది. ఇప్పుడు వాటిని త్యాగం చేయాలన్నా కష్టమే.

సరే ఏమయితే అది అయింది అనుకుంటూ ఓ మంచి ముహూర్తం చూసి వెళ్లి ఉద్యోగంలో జాయినయింది. మెల్లిగా అలవాటు పడి అక్కడే ఇల్లు తీసుకుని వుండసాగింది.

కొత్తలో అంతా బెంగే. ఏదో తనకు తెలియని కొత్త ప్రపంచంలోకి వచ్చి పడినట్లయింది. ఇంతవరకూ ఇల్లూ, శ్రీవారూ, రాహుల్... ఇలా ఒక లోకంలో బతికిన తనకు ఆఫీసు మరోకొత్తప్రపంచమయింది.

పగలంతా ఆఫీసు పనితో రోజు గడిచిపోయినా ఇంటికొచ్చేసరికి దిగులు. బావురుమంటున్న ఇంటిని చూస్తుంటే ఒక్కోసారి వెనక్కి వెళ్లిపోదాం అనిపించేది. రాత్రయితే చాలు దిళ్లనీ తన కన్నీటి కథలతో తడిపిపోయేవి.

ఇప్పటికి రెండేళ్లయింది. అక్షయ్‌కి ట్రాన్స్‌ఫర్ కాలేదు. తమిద్దరికీ కామన్ బ్రాంచ్‌లు మరెక్కడా లేవు. ఎప్పుడో సెలవుపెట్టి తాను ఏలూరు వెళ్లి బుజ్జిగాణ్ణి తీసుకుని వైజాగ్ రావడం, సెలవు అయిపోగానే మళ్లీ వాణ్ణి ఏలూరులో దించి, తను గంపెడు దిగులును మోసుకుని హైదరాబాద్ వెళ్లడం

... ఇదే జీవితంగా మారిపోయింది.

ఒకరోజు తనకి బాగా గుర్తుంది. తానూ అక్షయ్ ఇద్దరూ ఏలూరు వెళ్లారు. అప్పటికి బుజ్జిగాడు ఎల్.కె.జి చదువుతు న్నాడు. వారం రోజులనుంచి స్కూలుకు వెళ్లనంటే వెళ్లనని మారాం చేస్తున్నాడట. మేము వెళ్లాక కూడా ఒకరోజు రిక్షాలో పంపిస్తే, రిక్షాలోంచి దూకి వచ్చేశాడు. రెండోరోజు మేము తీసుకెళ్లి దింపి బతి మాలి మొత్తానికి ఎలా అయితేనేం క్లాసులో కూర్చోబెట్టగలిగాం. అప్పటిదాకా పేచీ లేకు ండా స్కూలుకు వెళ్లేవాడు. ఒక్కసారిగా అలా ఎందుకు మారిపోయాడో వాకిప్పుడు అర్థమవుతోంది.

ఎప్పుడూ దిగులుగా ఏదో లోకంలో వున్నట్లు వుండేవాడు. వాడి చిన్ని మనసులో ఏం ఆలోచనలు మెదిలేవో మరి!

నేను ... ఊళ్లో దించినప్పుడల్లా వాడు "నేనూ వస్తానమ్మా నీతో" అంటూ ఏడ్చేవా డు. నేను బుజ్జగించి "లేదునాన్నా! ఈసారి వచ్చినప్పుడు నిన్ను తప్పకుండా తీసుకువెళ తానేం" అని ఓదార్చేదాన్ని.

"ఈసారి వచ్చినప్పుడు తప్పక తీసుకు వెళతావుగా" అంటూ వాడు బేలగా చుట్టు కుపోయి బావురుమనేవాడు. నేను వెళ్లిన ప్రతిసారీ అదే దృశ్యం మార్పులేకుండా!

వాకప్పుడే మొట్టమొదటిసారిగా అనిపిం చింది, అమ్మమ్మ, తాతయ్య ఎంత ప్రేమగా చూసినా, చివరికి పిల్లలకి వాళ్ల అమ్మ, నాన్నలే ముఖ్యం. వాళ్ల ప్రేమకోసమే తాపత్రయపడతారు. అమ్మానాన్నలతోనే వుండాలని వెంపర్లాడతారు. లేకపోతే రాహు ల్ కక్కడ ఏం లోటని. ఏం కావాలన్నా కొనిపెట్టే తాతయ్య, ఏది కావాలంటే అది వండిపెట్టే అమ్మమ్మ! ఇంతకన్నా ఏం కావాలి ఆ పసి వయసులో! కానీ అక్కడే వా అంచనా తప్పిందని, నాకు తర్వాత తర్వాత తెలిపింది.

## ... మగాడు



... కైతుకుల్ స్త్రీగా మారి సైఫ ... డ్‌గా తన పేరు మార్చుకున్నాడు. కైతుకుల్ ... పెద్ద కంపెనీ ఎం.డి ముఖసంతోషాల తో, భార్యాపిల్లలతో గడిపే ఆయనకో రిమ్మతెగులు పుట్టి స్త్రీగా మారాలనుకున్నాడు. అంతే! డాక్టర్లని వెంటపడి ... చి చికిత్స ప్రారంభించి ఆడదానిగా మారిన అతన్ని భార్యపిల్లలు "నీ మొహం మాకు చూపకు" అని ఛీత్కరించారు. పైగా ఉద్యోగం ఊడగొట్టుకున్నాడు. అంతే ఎక్కడా ఉద్యోగం దొరకలేదామెకు. కానీ డేవిడ్ బ్రౌన్ అనే శ్రీమంతుడు పెళ్లాడాడు!

— అమృతవని రాజ్యశ్రీ

మనిషి ఎంత స్వార్థపరుడు. తన సుఖం కోసం, సంతోషం కోసం ఎదుటివారిని బాధపెట్టడానికి కూడా వెనుకాడడేమో! బంధాలను, అనుబంధాలను కూడా లెక్కచేయడేమో! లేకపోతే నా కెరీర్ కోసం, నా ఈగో శాటిస్‌ఫేక్షన్ కోసం కాకపోతే నేను రాహుల్‌ని పంజరంలో పక్షిలా బందీని చేసి వాడి స్వేచ్ఛని హరించివేస్తాను?

అవును. ఇది నాకు న్యాయంకాదు. దీనికి ఏదో ఒక పరిష్కారం చూడాలి! చూడాలి!

○ ● ○

''ఏయ్ స్వార్తీ! ఏంటీ సరదాగా బీచికి వెళదాం రమ్మని నువ్వు ఇలా దీర్ఘాలోచనలో పడిపోతే నేనేంకావాలి? బుజ్జిగాడు చూడు ఇందాకట్నుంచీ నిన్ను పిలుస్తున్నాడు''

ఒక్కసారి ఈ లోకంలోకి వచ్చి దీర్ఘంగా నిట్టూర్చాను.

''సారీ అండీ! ఏంటో ఇందాక మన బుజ్జిగాడు అలా హాయిగా ఆడుకోవడం చూసి ఎంత ముచ్చట పడ్డానో, అంత దిగులుకూడా వేసింది. ఈ సమస్యకు త్వరలోనే ఏదో ఒక పరిష్కారం ఆలోచించాలి'' ఆవేశంగా అన్నాను.

''సరేలే! మనకిది మామూలేగా. మన సమస్య ఎప్పటికి తీరేను. జీవితంలో మనం ఎన్నో అనుకుంటాం. కానీ అన్నీ పొందలేం. మనం ఏదైతే కావాలని కోరుకుంటామో, అదే ఒకోసారి మనకు అందనంత దూరంలో ఊరిస్తూ కనిపిస్తుంది. జీవితంలో కొన్ని పొందాలంటే మరికొన్ని త్యాగం చేయాలి. తప్పదు. సరేగానీ, చాలా పొద్దుబోయింది. ఇంటికి పోదాం పద'' లేస్తూ అన్నాడు అక్షయ్.

అక్షయ్, రాహుల్ కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. పరధ్యానంగా నడుస్తున్న నాకు కొద్ది దూరంలో ఓ దృశ్యం కంటపడింది. ఎవరో పాపం బిచ్చగత్తె కాబోలు తన బిడ్డకి అన్నం తినిపిస్తోంది. మరెంతో ఆనందంగా తన బిడ్డ ముఖంలోకి చూస్తోంది ఆ అన్నం తన కడుపే నింపినంత తృప్తిగా.

తల్లీబిడ్డల మమతానురాగాలలో ఎంత మాధుర్యం! తినడానికి పట్టెడన్నం లేకపో యినా వున్నదాంట్లోనే తన బిడ్డ కడు ఆ నింపి ఎంత ఆనందాన్ననుభవిస్తోంది తల్లి!

ఒక్కసారిగా నన్నెవరో చెళ్లున చ ఇనట్లని పించింది. నా బిడ్డకు నేనేవి చ్చాను. ఎదురుచూపులు, గత స్మృతిలా వి గిలిపోయిన తల్లి ప్రేమ తప్ప! వాడికి అమ్మ కావాలనిపించినప్పుడు నేనువాడి అందుబాటులో వుండను. అందరు పిల్లలకీ అమ్మ అనేది ఒక అపురూపమైన వరమైతే, రాహుల్‌కి మాత్రం అమ్మఅనేది అందనిజాబిల్లి!

''నో! అలా కావడానికి వీల్లేదు'' ఒక్కసారిగా నా మనస్సు ఘోషించింది.

వెంటనే ఒక దృఢనిశ్చయానికి వచ్చాను.

''అక్షయ్! నేను బజ్జిగాణ్ణి నాతో తీసుకువెళ్తున్నాను'' నిశ్చింతగా చూస్తూ అన్నాన్నేను.

''నువ్వా! ఎలా! ఎక్కడుంటావువాణ్ణి! ఎలా పెంచుతావు ఒక్కదానివి'' ఆశ్చర్యంగా అడిగాడు అక్షయ్.

''ఎలాగో ఒకలాగ పెంచుతాను. మా ఆఫీసుకు దగ్గర్లో స్కూలు వుంది. అందులో జాయిన్ చేసి ఇంటికి వెళ్లేటప్పుడు నాతో

తీసుకెళతాను. ఇప్పటికే చాలా పొరపాటు చేశాను. రాహుల్ అందమైన బాల్యం వాడి చేతిలోంచి జారిపోనివ్వను. బాల్యం ఒక చేదు మందులా కాదు. ఒక మధురాతిమధురమైన అనుభవంలా వాడి స్మృతిపథంలో మిగిలిపోవాలి. ఏం నాన్నా! వస్తావా నాతో?'' ఆత్రుతగా అడిగాను రాహుల్ని.

''వచ్చేస్తా మమ్మీ! ఎప్పుడెళదాం మరి?'' తొందరగా అడిగాడు మళ్లీ నేనెక్కడ నా నిర్ణయాన్ని మార్చుకుంటానన్న భయంతో కాబోలు.

మా ఇద్దరివంకా ఆశ్చర్యంగా చూస్తూ అక్షయ్!

తృప్తి నిండిన కళ్లలో నేను!

ఈసారి నా తిరుగు ప్రయాణం దిగులు నిండిన మనసుతో కాదు అందమైన అనుభూతితో ముగిసింది!

○ ● ○

